సమస్యలు పరిష్కారమే 'జగనన్న సురక్ష' లక్ష్యం

విశాలాంధ్ర - ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో ప్రజలకు చేకూర్చే ప్రయోజనాలను, వారి సమస్యలను పరిష్కరించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఇన్చార్జి ఈవోపీఆర్డి ఇడమకంటి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని సింగనపాలెం, ముండ్లమూరు, కెల్లంపల్లి, పసుపుగల్లు గ్రామాలలో బుధవారం వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచులు వరగాని బాల సుందర రావు, కందిమల్ల గీతాంజలి, జమ్ముల గురవయ్య , వద్దిపోగు ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగినది. ప్రజలకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

బేస్తవారిపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్‌బీఐ క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : జీ - 20 ఈవెంట్స్ లో భాగంగా ఆర్థిక అక్షరాస్యతపై ఆర్ బీఐ అఖిల భారత క్విజ్ పోటీలు బేస్తవారిపేట ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠాశాలలో బుధవారం నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ రాంకుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేందుకు మండల స్థాయిలో ఈ క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ నెల 28న జిల్లా స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంక్ సిబ్బంది కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ క్విజ్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా మండలస్థాయి ఆర్బీఐ క్విజ్ కార్యక్రమం స్థానిక యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఆర్థిక అంశాలపై విద్యార్థులకు గల పరిజ్ఞానాన్ని పరీక్షించే ఈ ఆర్బీఐ క్విజ్ కార్యక్రమంలో మండలంలోని పదహారు ఉన్నతపాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు చొప్పున మొత్తం 32 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. క్విజ్ కార్యక్రమంలోజిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల బాలికలు మార్కాపురం మొదటి స్థానంలో రాయవరం ద్వితీయ స్థానంలో బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఐదువేలు..నాలుగు వేలు.. మూడు వేల చొప్పున నగదు పురస్కారాన్ని.. ప్రశంసా పత్రాలను.. అలాగే పాల్గొన్న ప్రతి విద్యార్థికి 250 నగదుతో పాటు పార్టిషిపేషన్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యం. చంద్రశేఖర్ రెడ్డి.. యం.ఈ.ఓ.రాందాస్ నాయక్. యూనియన్ బ్యాంకు మేనేజర్ యం.శివకుమార్‌రెడ్డి ప్రోగ్రాం ఇంచార్జ్ యన్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పిచ్చిరావు, రత్నరాజు.జి.యల్. రమేష్.. ప్రభాకర్ రెడ్డి, బాస్కర్‌రెడ్డి, వీరారెడ్డి, బ్యాంకు సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న 'నవరత్నాలు'

మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నవరత్న పథకాలు పేదల కుటుంబాలలో వెలుగు నింపుతున్నాయని రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పెద్దారవీడు మండలం పుచ్చకాయల పల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 40 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయంని ప్రారంభించారు. 21.80 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రంని ప్రారంభించారు. 17.50 లక్షల రూపాయలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ జగనన్న ఎన్నికల ముందు చేసిన సదురు పాదయాత్రలో పేదలు కష్టాలు తెలుసుకొని చలించిపోయారని ఆ కష్టాలు తీర్చేందుకు ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాల పథకాన్ని ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు పరుస్తున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు ఏమి లేక ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు సంక్షేమ పథకాలపై విరుచుకుపడుతున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ఆధ్వర్యం లో దూదేకుల కాసీం పీర అనే వికలాంగుడికి మంత్రి గారి చేతుల మీదుగా వీల్ చైర్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి సర్పంచ వజ్రాల రామలక్ష్మమ్మ, ఎంపీడీవో నాసర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటకృష్ణారెడ్డి, ఏపీవో సాంబశివయ్య, ఏపిఎం శ్రీనివాసులు,హౌసింగ్ ఏఈ శ్రావ్య, విద్యుత్ ఏఈ రమేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దూదేకుల కాశయ్య, సర్పంచ్ లు వెన్న శివ కృష్ణా రెడ్డి,తోకల అవులయ్య యాదవ్, గుడ్డేపోగు రమేష్,ఏర్వ వెంకటేశ్వర్లు రెడ్డి,వైసీపీ నాయకులు గుడ్డారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, వజ్రాల ఆదిరెడ్డి, మారంరెడ్డి క్రిష్టారెడ్డి, మారం రెడ్డి రామస్వామి రెడ్డి,మాజీ సర్పంచి, వడ్డెరాల సత్యం చైర్మన్ శ్రీశైలం పల్లపు శ్రీనివాసులు, నియోజకవర్గం మరియు మండల సోషల్ మీడియా కన్వీనర్లు ఒద్దుల లక్ష్మి రెడ్డి, శౌంరి నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లి తహసీల్దార్ బదిలీ

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర- పీసీపల్లి : పెద్ద చెర్లోపల్లి మండలం తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న బీఆర్ఎల్వీ ప్రసాద్ రావును కొనకనమిట్ల తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు. కొనకనమిట్లలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కేతనబోయిన ప్రవీణ్ కుమార్ పీసీ పల్లి తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. వివరాల్లోకి వెళితే ఈనెల18,19 తేదీలలో 'విశాలాంధ్ర' దినపత్రికలో ప్రచురితమైన తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి జలగలు, అవినీతి కేరాఫ్ పీసీపల్లి తహసీల్దార్ కార్యాలయం అనే కథనాలతో తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని విశాలాంధ్ర దినపత్రిక వెలుగులోకి తెచ్చిన సంగతి పాఠకులకు విధితమే. ఈ వరుస కథనాలకు స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పీసీపల్లి తహసీల్దార్‌ను కొనకనమిట్ల మండలానికి బదిలీ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో బాధిత రైతులు 'విశాలాంధ్ర'కు ధన్యవాదాలు తెలియజేశారు.

గిరిజన ఆడ బిడ్డలకు ఉచిత పోషకాహారాలు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పశ్చిమ ప్రకాశంలోని 11 మండలములలోని 120 మంది చెంచు గిరిజన తల్లి బిడ్డలకు మరియు గర్భిణీ స్త్రీలకు పోషకమైన ఆహారపదార్థములను ఉచితంగా పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, డెంటల్ డాక్టర్ హీనా చేతుల మీదుగా జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ డాక్టర్ గుర్రం శేఖర్ పోషక పదార్థములను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాట్లాడుతూ గిరిజన గర్భిణీ స్త్రీలకు జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ద్వారా అందిస్తున్న పోషక పదార్థములను తింటూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేస్తూ, జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ సొసైటీ ద్వారా జరుగుచున్న సేవా కార్యక్రమాలను తెలుసుకొని అభినందించడం జరిగింది. జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ఫౌండర్, డైరెక్టర్ బిషప్ రెవ డాక్టర్ గుర్రం శేఖర్ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలోని 11 మండలములలోని 120 మంది చెంచు గిరిజన తల్లి బిడ్డలకు ప్రతి నెల పోషకపదార్థములను ఒక సంవత్సరము పాటు అందిస్తామని తెలియజేయడం జరిగింది. డెంటల్ డాక్టర్ హీనా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని గర్భిణీ స్త్రీలకు ఎక్కువగా ఆకు కూరలు తిని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ బెన్ని సునీతా రూత్, లాయర్ ఝాన్సీ రాణి, రోజ్ లిడియా, సొసైటీ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, సూపర్ వైజర్స్ రామ్ సింగ్ నాయక్, భూతపాటి సాల్మన్, సింగా ఏసన్న, బుట్టి దిలీప్ కుమార్, కొండెపోగు ప్రసన్న కుమార్, రామ్మూర్తి నాయక్, అక్కెం ఏడుకొండలు, ఫీల్డ్ వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

ప్రశాంత జీవనానికి యోగా అత్యుత్తమ మార్గం

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శారీరక, మానసిక ఆరోగ్యానికి, ప్రశాంత జీవనానికి యోగాభ్యాసం అత్యుత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఒంగోలులోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో ఉపాష్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్య సహకారంతో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఎస్.సి. శ్రీమతి మలికా గర్గ్, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాతతో కలిసి ఆయన పాల్గొన్నారు. గురువుల సూచనలను అనుసరిస్తూ వీరు యోగాసనాలు సాధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన నేటి ఆధునిక సమాజంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. యోగా సాధన ద్వారా దీనిని సాధించవచ్చని చెప్పారు. ఎస్.పి. మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక దినచర్యగా మారాలని సూచించారు. సమతుల ఆహారం, యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ఏకాగ్రత పెరగడానికి యోగా సాధన ఉత్తమ మార్గమని చెప్పారు. ఎం.పి. మాట్లాడుతూ యోగా మనకు గర్వకారణమని వ్యాఖ్యానించారు. మనకు వారసత్వంగా వచ్చిన యోగా భ్యాసనాలను ప్రతి గడపకూ చేరేలా చూడాలని పిలుపునిచ్చారు. కళాశాలలు, హాస్టళ్లలో విద్యార్థులు యోగా సాధన చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మేయర్ సుజాత మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. యోగాతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. తాను కూడా యోగా నేర్చుకున్నానని చెప్పారు. అనంతరం పాతంజలి యోగా కేంద్రం గురువు శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగాసనాలు సాధన చేశారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. నారాయణ రెడ్డి, డి.టి.పి. సుశీల, డిప్యూటీ కలెక్టర్ నారదముని, ఆయుష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి పద్మజాతి, సీనియర్ మెడికల్ అధికారులు భ్రమరాంబ, భీమ్నాథ్, ఉపాస్ ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, ప్రకాష్, అనీల్, శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పలువురు అధికారులు, ట్రిపుల్ ఐ.టి. నుంచి, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కోర్టులోనూ, వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు తోటకూర వెంకట్రావు అధ్యక్షతన డి.ఆర్. ఆర్. మున్సిపల్ స్కూల్లోనూ యోగా. దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.

1 నుంచి జగనన్న సురక్ష శిక్షణ తరగతులు

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : జగనన్న సురక్ష పథకం శిక్షణా తరగతులను జూలై 1 నుండి 21 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి జయమణి తెలిపారు. 1న అమ్మనబ్రోలు 3న చదలవాడ, చేర్వానప్పలపాడు 5న ఈదుమూడి, బి నిడమానూరు 7న కండ్లగుంట కనపర్తి,10న కనపర్తి ,కొత్తకోట 12న మాచవరం మద్దిరాలపాడు ,14న ఎం ముప్పాళ్ళ నాగులుప్పలపాడు, 17న పోతవరం రాపర్ల, 19న తిమ్మసముద్రం, 21న ఉప్పుగుండూరు గ్రామాలలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

'ఎంఈఓ-2'ను అభినందించిన ఏపీటీఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సియస్ పురం మండల రెండవ ఎంఈఓగా విధులలో చేరిన రాజాల కొండారెడ్డిని ఏపీటీఎఫ్ సీఎస్‌పురం నాయకులు ఎంఆర్‌సీలో కలిసి అభినందించడం జరిగినది. సీఎస్‌పురం ఎంఈఓ-2గా రావడం పట్ల ఏపీటీఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు జె యస్ ఆనంద్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 జె ప్రసాదరావు, ఎంఈఓ-2 రాజాల కొండారెడ్డిని ఏపీటీఎఫ్ తరపున సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు డి సుబ్బరాయుడు, పొట్టేండ్ల మాలకొండయ్య, వహీద్, కె చెన్నయ్య, టీ లక్ష్మీ నారాయణ, సునీత దేవి, బి శివప్రసాదాచారి, రఫీ, గాంధీ, హమ్మద్, జీ శ్రీహరి, ఇండ్ల ప్రసాద్, నారాయణ, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : భూమి యజమానులకు, కౌలు రైతులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని కెల్లంపల్లి రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు ముందు వ్యవసాయంపై చేపట్టవలసిన కార్యక్రమాలపై రైతులకు వివరించారు. వేసవి దిక్కులు, మట్టి నమూనా సేకరణ, పచ్చిరొట్ట సాగుపై తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. భూమి లేని రైతులు భూ యజమానుల దగ్గర పొలం కౌలుకు తీసుకొని కౌలు గుర్తింపు కార్డు పొందాలన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రం సందర్శించి సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు. అనంతరం రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్, వీ ఏ ఏ కే గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

పశు బీమాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పాడి రైతులు పశు భీమా ను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి నాగుల్ మీరా కోరారు. మండలంలోని ఐసుకత్రిపురవరం గ్రామంలోని పాడిరైతులకు భీమా పై బుధవారం అవగాహన కల్పించారు. వైద్యాధికారి నాగుల్ మీరా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పశువులు, మేకలు, గొర్రెలకు అతితక్కువ ప్రీమియంతో భీమా సౌకర్యం కల్పించిందన్నారు. దీనివలన పశువులు మరణించినప్పుడు రైతులు నష్టపోకుండా భీమా పథకం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకురాలు దీవెనమ్మ పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడికి దూరమవ్వడం జరుగుతుందని యాంద్రాపల్లి హోమియో వైద్యాధికారి. జె.యాకూబ్ అన్నారు. యంద్రపల్లిలోని ఎంపీయూపీ పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి యాకూబ్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల నిద్రలేమి, మానసిక సమస్యలు దూరమవుతాయన్నారు. దీని కారణంగా ఊపిరితిత్తులు, గుండెబీపీ షుగర్,జీర్ణ సమస్యలు కూడా దూరమవుతాయన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడంవల్ల శరీర వృద్ధి, మానసిక వృద్ధి,ఏకాగ్రత పెరగడం,రోగనిరోధక శక్తి పెరగడం వల్ల ఆరోగ్యంగా వుండ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు ఆర్.దేశానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువులో రాణించాలి

విశాలాంధ్ర-పామూరు : చదువులో రాణించినప్పుడే పేదల కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయని మత్స్యకారుల బెస్త సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓగురి ఏడుకొండలు అన్నారు. బుధవారం పదవ తరగతి పరీక్షలలో 545 మార్కులు సాధించిన మత్స్యకారుల ఆణిముత్యం గిన్నె వెంకట నందిని ఉన్నత చదువులు చదవాలని సన్మానించి ప్రోత్సాహ బహుమతిని ఓగురు ఏడుకొండలు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు గిన్నె మురళి, సుప్రజా దంపతులు, చింతకుంట్ల వాసు, ఓగూరు రామకృష్ణ, జిల్లా కన్వీనర్, జంతిక మోహన్. ఓగూరు అరవింద్. గిన్నె సురేష్. ఆళ్ల సాయికుమార్. తదితరులు పాల్గొన్నారు.

నివాస గృహాలపై విద్యుత్ తీగలను తొలగించండి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని నర్ర మారెళ్ళ పంచాయతీ పరిధిలో గల చెంచురెడ్డిపల్లి గ్రామంలో నివాస గృహాలపై వేలాడుతున్న 11 కెవి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయని వాటిని తొలగించి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతూ ఏడిఏ సిహెచ్ శ్రీకాంత్‌కు బుధవారం గ్రామానికి చెందిన యువ నాయకుడు పోక నాయుడు బాబు ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఇంటిపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి గతంలో పలువురికి గాయాలు పాలైన సంఘటనలు ఉన్నాయి. ఆలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. తక్షణమే అధికారులు లైన్ మార్పుకు అవసరమైన ఎస్టిమేషన్ వేసి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, ఏడిఏ ని కలిసిన వారిలో చిట్టేటి మాలకొండయ్య, బోడంగండ్ల పిచ్చయ్య, బోడంగుంట్ల బాలరాజు,చిట్టేటి వెంకటేశ్వర్లు, సిహెచ్ రామయ్య, ఇర్ల కిష్టయ్య, ఈర్ల రమేష్, బాసు మాల కొండయ్య ,గువ్వల మునలయ్య, చిట్టేటి శ్రీను పాల్గొన్నారు.

వృధాగా పోతున్న చెరువు నీరు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె పంచాయతీ పరిధిలోని రజసాయిపేట చెరువు మీరు తూముల ద్వారా వృధాగా పోతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య విమర్శించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నుండి చెరువులో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ కాలువ సరిగా లేక పంటలు పండించుకొనుటకు ఉపయోగపడ లేదని రమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో చేపల పెంపకం దారులు రాత్రులు ద్వారా నీటిని విడుదల చేసి వృధా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు స్పందించి చెరువు నీటిని వృధా చేస్తున్న చేపల పెంపకం దారులపై చర్యలు తీసుకోవాలని రమణయ్య డిమాండ్ చేస్తున్నారు.

పిడుగు పడి గొర్రెల కాపరి మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : పిడుగు పడి గొర్రెల కాపరి బండి వెంకటేశ్వర్లు 45 మృతి చెందిన ఘటన మండలంలోని గొల్లవాండ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గొల్లవాండ్ల పల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు రోజుల తన గొర్రెలను పొలానికి తోలుకు వెళ్ళాడు.బుదవారం తను సంచరిస్తున్న ప్రాంతంలో పిడుగు పడటంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు.దీనితో అతని కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చీదెళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చీదెళ్ళ నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం కర్నూలులోని టీజీవి మౌర్య హిల్స్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం జరిగింది. నాగేశ్వరరావుకు నియామక పత్రాన్ని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు టీజీ వెంకటేష్, అధ్యక్షులు టంగుటూరి రామకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం చీదెళ్ళ నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవికి వన్నెతెస్తానని తెలిపారు. గతంలో తాను 153 విగ్రహాలను ఏర్పాటు చేయటం, ఆనందయ్య కరోనా మందులు పంపిణీ చేయడం, మాస్కులు పంపిణీ చేయడం, వికలాంగులకు కృత్రిమ అవయవాలు, ట్రై సైకిల్ పంపిణీ చేయడం తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. తన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్, ప్రజాబంధు, కళా విభూషణ్ బిరుదులు అందించి ఘనంగా సత్కరించారని తెలిపారు. వాసవి సత్ర సముదాయాల అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ఇల్లూరి లక్ష్మయ్య, టీజీ భరత్, కోనా శ్రీనివాసరావు, తుండూరి ఉమా, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఈవోపీఎల సమావేశం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని యూనియన్ బ్యాంక్‌లో ఈవోపీఎల సమావేశం ఏపిఎం హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశం బ్రాంచ్ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ గ్రూపులో సక్రంగా కట్టించాలన్నారు. సొంతంగా యూనిట్ నడుపుకునే వారికి బ్యాంకు ద్వారా రుణాలు సిబిల్ స్కోర్ ఉన్నట్లయితే మొత్తం రుణాలు పొందవచ్చు అని మేనేజర్ తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్షా'

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అమలులోకి తెచ్చారని తహసిల్దార్ దాసు అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని ఎంపిడివో, ఎంఈవో కార్యాలయాల్లో జగనన్న సురక్షాపై అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. తహసీల్దార్ దాసు మాట్లాడుతూ జగనన్న సురక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వాలంటీర్లు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఈ నెల 23వ తేదీ నుండి సురక్షా కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. వాలంటీర్లు శ్రద్ధతో పనిచేయాలని, అశ్రద్ధ చేస్తే వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మరియదాసు, ఎంఎల్ ఓఎం.వాసు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పామూరు : ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్స్ సకాలంలో సచివాలయం ద్వారా అందించాలని ఈఓఆర్డి వి.బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వగ్గంపల్లి, రావిగుంటపల్లి, దాది రెడ్డిపల్లి, చింతలపాలెం, పడమర కట్ట కింద పల్లి, సచివాలయాల వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్ష పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ జగనన్న సురక్ష సేవలను ప్రజల సద్వినియోగం చేసుకునే విధంగా చైతన్యవంతులను చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

వి.కొండ బాబును కలిసిన పాలపర్తి

విశాలాంధ్ర-పామూరు: కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వి కొండబాబు ను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు బుధవారం మర్యాద పూర్వకముగా కలిశారు. కనిగిరి నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను పాలపర్తి వెంకటేశ్వర్లు కొండబాబుకు వివరించారు. ఈ సందర్భంగా కొండబాబును శాలువాతో వెంకటేశ్వర్లు సత్కరించారు.

సమస్యలు పరిష్కరించలేని సమావేశాలు ఎందుకు..?

దూదేకుల పెద్ద మస్తాన్

విశాలాంధ్ర-తర్లుపాడు : ప్రజా ప్రతినిధుల సమస్యలు పరిష్కరించలేని మండల సర్వసభ్య సమావేశాలు ఎందుకని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కేతగుడి పి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు వాడిగా వేడిగా జరిగింది. అధ్యక్షుల తొలి పలుకులుగా ఎంపీడీవో, తహ సీల్దారులు, ప్రభుత్వం చేపట్టే పథకాలపై ప్రసంగాలు అయిన అనంతరం అజెండాలోని అంశాలపై సంబంధిత అధికారులు ప్రసంగిస్తున్న సమయంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు డి.పెద్ద మస్తాన్ ఆవేశంతో ఊగిపోయి సర్పంచులుగా గెలిచి సుమారు ఇప్పటి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న గ్రామాల్లో సర్పంచ్ మౌలిక వసతుల నిమిత్తం చేపట్టిన పనులకు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాకపోవడంతో ఆర్థికంగా అప్పుల పాలయ్యామని దీంతో ఇళ్లలో భార్యలు కూడా మాకు అన్నం పెట్టే పరిస్థితి లేక చీ కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ఉత్సాహంగా సర్పంచ్‌గా గెలిచి గ్రామ ప్రజానీకానికి ఎంతో సేవ చేయాలని అనుకుంటున్న తరుణంలో మేము కేవలం ఉత్సవ విగ్రహాల సర్పంచ్‌లుగా ఏమి పనులు చేయలేని స్థితి ఉందన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

విశాలాంధ్ర -కొనకనమిట్ల: మండలంలోని వద్దిమడుగు గ్రామంలో మట్టి నమూనాల సేకరణ పై గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ అధికారిని కే రంగ ప్రసన్నలక్ష్మి బుధవారం అవగాహన కల్పించారు. మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలి రైతుల పొలంలో కి వెళ్లిమట్టి నమూనాలను సేకరించి చేసి చూపించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో 950 మంది రైతుల పొలాల్లో ఈ మట్టి నమూనాలను సేకరించాలని వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు ఈ భూసార పరీక్షలను చేయిస్తున్నామన్నారు భూసార పరీక్షల ఫలితాలను బట్టి ఎరువులను వాడటం వలన రైతుకు ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. నేల సాంద్రత మొక్క మొలక శాతం తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

విశాలాంధ్ర- కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి పంచాయతీలో గల సచివాలయం లోని సిబ్బందికి వాలంటీర్లకి జగనన్న సురక్ష పై మండల స్థాయి అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి డిప్యూటీ తాసిల్దార్ సాజిత జూనియర్ సహాయకులు సుకుర్లు బుధవారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సేవలపై సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు జగనన్న సురక్ష విధి విధానాలపై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి తాసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పంచాయతీ కార్యదర్శి ఖాసిం రహీం సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

మట్టినమూనాలు సేకరించాలి

విశాలాంధ్ర - అర్ధవీడు: మండలంలోని నాగులవరం గ్రామంలో మట్టినమునాల సేకరణ పై వ్యవసాయ అధికారులు రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భ ముగా వ్యవసాయ అధికారి షేక్. మహమ్మద్ మాట్లాడుతూ జూన్ నెలలో 278మట్టి నమూనాలు సేకరించేలా లక్ష్యం పెట్టు కున్నామని తెలిపారు. సేకరించిన నమూనాలాపై 12రకాల పరీక్షలు నిర్వహిస్తామని తద్వారా ఆయా భూకమతాల్లో నత్రజని, భాశ్వరం, పోటాష్,కర్బన నిష్పత్తి, లవణ శాతం మొతాధులను తెలుసుకోవచ్చు అన్నారు. ఫలితంగా రసాయన ఎరువుల వాడకంలో ఖర్చులను నివారించి సమతుల్యతను సాధించడం ద్వారా భూ కమతాలను సారవంతం చేసి నాణ్యమైన అధిక దిగుబడులు తీయవచ్చునని సూచించారు. అన్ని రైతు భరోసా కేంద్రల పరిధిలో మట్టి నమూనాలు సేకరించాలని అదేసించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సిబంది పాల్గొన్నారు.

అఖిల భారత స్కూల్ క్విజ్

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొమరోలు నందు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొమరోలు వారు నిర్వహించిన అఖిల భారత స్కూల్ క్విజ్-2023 నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొమరోలు విద్యార్థులు ప్రథమ స్థానం, జెడ్పిహెచ్ యస్, రాజుపాలెం విద్యార్థులు ద్వితీయ స్థానం, జడ్పిహెచ్ యస్,తాటిచెర్ల మోటు విద్యార్థులు తృతీయ స్థానం పొందారు. ప్రథమ స్థానం పొందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొమరోలు విద్యార్థులు బి.వి.ప్రణీత,(10 తరగతి), కె.లక్ష్మీ అనూష(10 తరగతి) జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది.

వర్షం బీభత్సం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలంలో బీభత్సంగా వర్షం కురిసింది. భానుడు ప్రతాపనికి అల్లాడుతున్న ప్రజలకు బుధవారం సాయంత్రం ఉరుముల మెరుపుల బీభత్సం వర్షం కురుస్తుంది. ఉదయం నుండి వాతావరణం చల్లబడి గాలులతో కూడిన వర్షం కురిసింది. ఎండ తీవ్రతకు అల్లడుతున్న ప్రజలకు కొంత ఉపశమనం పొందినట్లు ఉందని యర్రగొండపాలెం పట్టణ ప్రజలు అంటున్నారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో కూడా వర్షం పడింది.

ప్రభుత్వ వైద్యశాలలో కంటి పరీక్షలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో కంటి పరీక్షలు డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ భాస్కర్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం

ఆపరేషన్ అవసరమైన వారికి గుంటూరుకు చెందిన శంకర్ నేత్రాలయ వైద్యశాలకు ఈరోజు సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక వాహనంలో గుంటూరు తరలించడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ అనంతరం తిరిగి మండల కేంద్రానికి తీసుకువస్తారు అని తెలిపారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా ప్రధానోపాధ్యా యులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగాభ్యాసం ఆవశ్యకత, శరీరం, మనసు నియంత్రణలో యోగ ప్రక్రియలు ఎలా మన శక్తిని మరింత సమర్థవంతంగా ఎలా ఉపయోగించడానికి దోహదపడుతుంది, ఒత్తిడిని జయించడం, ఆసనాల ద్వారా శరీర సమతుల్యత సాధించటం, వివిధ రకాల ఆరోగ్య సమస్యల పరిష్కరించ డానికి ఎలా ఉపయోగపడుతుంది తదితర విషయాలను విద్యార్థులకు తెలుపుతూ యోగా భారతీయ జీవనవిధానం, సమాజ ఆరోగ్యానికి జీవనాడి అని వక్తలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే బ్రితింగ్ ఎక్సర్ సైజర్స్, ఆసనాలు చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఈఓ రాందాస్ నాయక్, పి.డి.జాహ్నవి, జె.రాంగోపాల్, యోగా గురు చలపతిరావు, విశ్వేశ్వర రావు, జి.యల్ రమేష్ తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైకోర్టు మరియు న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి డివిజన్ కేంద్రంలోని కోర్టులో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కె భరత్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. యోగాతో పాజిటివ్ థింకింగ్ వస్తోందని అన్నారు. మన జీవన శైలిని విదేశీయులు కీర్తిస్తూ ఉంటారని అది భారతదేశ గొప్పతనమన్నారు. యోగ మాస్టర్ నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి హాజరైన వారందరిచేత యోగాసనాలు వేయించారు. ప్రపంచానికి భారత్ అందించిన అద్భుత కానుక యోగా అని ఆయన అభివర్ణించారు.ఒకప్పుడు ఆధ్యాత్మిక కార్య క్రమాల్లో యోగాసనాలు వేసేవారని ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా యోగా చేస్తున్నారన్నారు. వేదాలు, ఉపనిషత్తుల్లో యోగా ప్రస్తావన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కోర్టు సూపర్డెంట్ నాగయ్య తో పాటు కోర్టు సిబ్బంది, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దర్శి : అంతర్జాతీయ యోగా డే దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధ్వర్యంలో యోగ నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షుడు తిండి నారాయణరెడ్డి ఉన్నం శ్రీనివాసులు యోగా గురువులు వీరాచారి కోట హనుమంతరావు శాసన నరసింహారావు శివన్నారాయణ శివ కోటిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : యోగాతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని బి నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి అధికారి నన్నెబోయిన వెంకటప్పయ్య అన్నారు. 34 ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ అజయ్ కౌటిన్హో ఆదేశాల మేరకు కూనం రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 367 ట్రూప్ ఎన్‌సిసి అధికారి నన్నెబోయిన వెంకటప్పయ్య ఆధ్వర్యంలో ఎన్.సి.సి క్యాడెట్ లచే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్.సి.సి అధికారి వెంకటప్పయ్య మాట్లాడుతూ యోగ సాధనతో మానసికబలం, అంతులేని ఆత్మ విశ్వాసం, ఏకాగ్రత చేకూరుతుందన్నారు. యోగాను ఎన్.సి.సి శిక్షణలో ఒక ప్రత్యేక పాఠాంశ్యంగా చేర్చారన్నారు.

విశాలాంధ్ర-సిఎస్ పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థిని విద్యార్థులు యోగ ఆసనాలు చేశారు. కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ మాట్లాడతూ ఈ ప్రపంచంలో మనిషి మనుగడకు మనం చేసే పనులకు శరీరమే ఆధార బూతం అని దానిని జాగ్రత్తగా, ఆరోగ్యంగా కాపాడుకొనే బాధ్యతను ఎవరికి వారే గుర్తించాలని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులకు సూచించారు. ఇటీవలి కాలంలో యోగ ప్రాము ఖ్యాన్ని భారతీయులతో పాటు ప్రపంచ ప్రజలందరూ గుర్తించారని అన్నారు. ఇందుకు జూన్ 21 వ తేదీన అంతర్జా తీయ యోగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫీజికల్ డైరెక్టర్స్ బందారు రవీంద్రబాబు, మౌనిక, విద్యార్థి వ్యవహారాల ఇంఛార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ పల్లవి నవ్య, విద్యార్థులు, అధ్యాపకులు, తదితులు పాల్గొన్నారు.

టీడీపీ 'భవిష్యత్‌కు గ్యారెంటీ' రథయాత్ర ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నియోజకవర్గం లోని కొత్తపట్నం మండలం పల్లెపాలెం గ్రామం నందు భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్ర పేరుతో రచ్చబండ మరియు పల్లెనిద్ర కార్యక్రమం జోన్-4 భాగంగా బుధవారం ఒంగోలు నియోజకవర్గంలో టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, పనబాక లక్ష్మి, పులివర్తి నాని, శ్రీరామ్ చిన్నబాబు, గాలి భాను ప్రకాష్, బి.ఎన్ దొరబాబు,హెలన్ హేమలత,నూకసాని బాలాజీ,డి.బి.వి. స్వామి, గూడూరి ఎరక్షన్ బాబు, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తమల అశోక్ రెడ్డి, నరసింహ యాదవ్,బి.చంగల్ రాయుడు, పతంగి నరసింహ ప్రసాద్ మరియు వినకొండ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనడం జరిగినది.ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బస్ యాత్ర ప్రారంభమై అద్దంకి బస్టాండ్ వద్ద ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, పునుగుపాటి అమర్‌ల విగ్రహాలకు నివాళులు అర్పించి కొత్తపట్నం బస్ స్టాండ్, కొప్పోలు మీదుగా చింతల గ్రామం వద్ద టిడ్కో గృహాలను సందర్శించి వైసీపీ ప్రభుత్వానికి సెల్ఫీ ఛాలెంజ్ విసరడం జరిగినది. తదుతుపరి అల్లూరు గ్రామం మీదగా బకింగ్ కెనాల్ బ్రిడ్జి వద్ద కూడా సెల్ఫీ ఛాలెంజ్ విసరడం జరిగినది. తదుపరి కొత్తపట్నం చేరుకొని భోజనం అనంతరం కే పల్లెపాలెం గ్రామం వద్ద రచ్చబండ కార్యక్రమంకు ర్యాలీగా చేరుకోడం జరిగినది. తదుపరి జనార్ధన్, ముఖ్యనాయుకులు చైతన్య రథయాత్ర గురించి తెలియజేస్తూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టనున్న ఈ బస్సు యాత్ర, పథకాలు ప్రజలకు అవగాహన కలిపించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు నడిచి ప్రజలలో చైతెన్యం తెచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రశేఖరెడ్డి, పనబాక లక్ష్మీ, పులివర్తి నానిన, శ్రీరామ్ చిన్నబాబు, గాలి భానుప్రకాష్, బిఎన్ దొరబాబు, హెలెన్ హేమలత, నూకసాని బాలాజీ, డిబివి స్వామి, గూడూరి ఎరిక్షన్‌బాబు, ఉగ్రనరశింహారెడ్డి, ముత్తుముల అశోక్ బాబు, నరశింహయాదవ్, బి చంగల్‌రాయుడు, పతంగి నరశింహ ప్రసాద్, వినుకొండ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారంటీ రథయాత్రలో గొల్లపూడి వేణుబాబు

విశాలాంధ్ర - తాళ్లూరు: తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తు గ్యారంటీ రథయాత్ర బుధవారం ఒంగోలులో మొదటి రోజు నిర్వహించారు. ఒంగోలు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, తదితర మహామహులతో జోన్ 4 పరిధి కార్యక్రమానికి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు సంఘీభావం తెలిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని అన్నారు. నేడు జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వ నాశనం అయిందని రాష్ట్ర భవిష్యత్తు , యువత భవిష్యత్తు బాగుండాలంటే రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలుపొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకే భవిష్యత్తు గ్యారెంటీ రథయాత్రలో మంచి స్పందన లభిస్తుందని, యువత ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.

'క్విస్'లో ఘనంగా యోగాడే

విశాలాంధ్ర-ఒంగోలు: అంతర్జాతీయ యోగా 'డే' సందర్భంగా క్విస్ విద్య సంస్థల అధినేత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరు సూర్య కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఒంగోలులో క్విస్ కాలేజ్ లో ఏర్పాటుచేసిన యోగా 'కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఏన్ యస్ యస్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి యోగ లో పాల్గొనడం జరిగింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ యోగ అనేది అద్భుత ప్రక్రియ, శారీరిక, మానసిక ఎదుగుదలకు ఒక సాధనంగా ఉపయోగపడుతుందని తద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధ్రోహించగలుగు తారని తెలియజేస్తూ, భారతీయ అచార సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం మరియు యోగాన్ని ప్రపంచానికి అందించిన భారత దేశంలో ఉన్నందుకు మనం గర్వించాలి అని, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనుండడం భారతదేశానికి దక్కిన అరుదైన గౌరవం అని, ప్రతినిత్యం మనమందరం యోగా చేద్దాం, ఆరోగ్యంగా ఉందాం , ఆరోగ్య భారత దేశాన్ని నిర్మిద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి,ఒంగోలు పార్లమెంటు కన్వీనర్ సెగ్గం. శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపాటి అజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివాజీ యాదవ్, కిసాన్ మొర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పివి కృష్ణా రెడ్డి, ఆంధ్ర ఎస్సీ మూర్చ జోనల్ ఇన్చార్జి పేముల మోజీ, జిల్లా కార్యదర్శి జువ్వికుంట కోటేశ్వరి, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేముల ఉమారాణి, కాలేజీ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొనడం జరిగినది. ఈ కారియక్రమాన్ని ఏన్ఎస్ఎస్ కోర్డినేటర్ ధనముర్తి, వాసు బాబు పర్యవేక్షించారు.

డీలర్లు బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - తాళ్లూరు: విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల షాపుల డీలర్లు రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దర్శి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం నందు బుధవారం మండల విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ తొలకరి వర్షాలు కురుస్తుండడం వల్ల రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అందించాలని ఆయన తెలిపారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించకుండా సజావుగా వాటిని రైతులకు అందేటట్లు చూడా లని ఆయన సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విషయంలో రైతులు ఫిర్యాదు చేసినట్లయితే అలాంటి డీలర్లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని

ఆయన హెచ్చరించారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, ఓ ఫారాలు సక్రమంగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. ఈ సందర్భంగా డీలర్లు అడిగిన పలు సమస్యలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘ అధ్యక్షులు జాస్తి వెంకట్రావు, నాగిరెడ్డి, హనుమా రెడ్డి పాల్గొన్నారు.

ఐసీఐసీఐ కొలువులకు విశేష స్పందన

విశాలాంధ్ర-కంభం: స్థానిక వాసవి డిగ్రీ కాలేజీలో బుధ వారం ఐసిఐసిఐ బ్యాంకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు విశేష స్పందన లభించింది. 515 మంది గిద్దలూరు నియోజకవర్గం నలుమూలల నుండి రిజిస్ట్రేషన్ చేసుకోగా 270 మంది ముఖాముఖిగా హాజరై మూడు వేదాల ఇంటర్వ్యూ ప్రక్రియలో 21 మందిని నియామక సంస్థ ఎంపిక చేశారని కళాశాల ప్రిన్సిపాల్ కె. రాము తెలిపారు. కళాశాల శిక్షణ అండ్ ప్రాంగణ నియామకాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియలో ఐ సి ఐ సి ఐ బ్యాంకు కు చెందిన కిరణ్ హాజరై పూర్తిగా ఆన్లైన్ ఆధారంగా వ్రాత పరీక్ష నైపుణ్యాల పరీక్ష, మరియు మౌలిక పరీక్షల ఆధారంగా తుది జాబిత ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు 21 రోజుల పాటు ఆన్లైన్ ద్వారా బ్యాంక్ కార్యకలాపాల పై శిక్షణ యిచ్చి, శిక్షణ పూర్తి అయిన వెంటనే ఐ సి ఐ సి ఐ బ్యాంక్ ద్వారా నియామక పత్రాలు నేరుగా వారి మెయిల్ అకౌంట్ కు పంపటం

జరుగుతుందని తెలిపారు ఇలాంటి ప్రాంగణ ఎంపికలు మరిన్నో నిర్వహించి, విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కళాశాల అధినేత గోళ్ళరత్నం తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రాంగణ ఎంపిక విభాగాధిపతి రవిబాబు, మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం

విశాలాంధ్ర-కోమరోలు : మండలంలోని అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జి అభిషేక్‌ను వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుస్వామి, అనుమలవీడు హెచ్ ఎమ్ బాలరాజు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జి అభిషేక్ ను సన్మానించారు. వాసవి క్లబ్ గిద్దలూరు రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవి అత్యధిక మార్కులు సాధించాలన్నారు. తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకోని రావాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదవి లక్ష్యం సాధించడానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు, సన్మాన గ్రహీత జి అభిషేక్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. కోమరోలు మండలం వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతిలో అత్యధిక

మార్కులు సాధించిన జి అభిషేక్‌ను వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుస్వామి, అనుమలవీడు హెచ్ ఎమ్ బాలరాజు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు జి అభిషేక్ ను సన్మానించారు. వాసవి క్లబ్ గిద్దలూరు రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవి అత్యధిక మార్కులు సాధించాలన్నారు. తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకోని రావాలన్నారు. ప్రతి విద్యార్థి చదవి లక్ష్యం సాధించడానికి కృషి చేయాలన్నారు.

రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వద్దిమడుగు గ్రామంలో మట్టి నమూనాల సేకరణ పై గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ అధికారిని కే రంగ ప్రసన్నలక్ష్మి బుధవారం అవగాహన కల్పించారు మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలి రైతుల పొలంలోకి వెళ్లిమట్టి నమూనాలను సేకరించి చేసి చూపించారు. ఆమె మాట్లాడుతూ మండలంలో 950 మంది రైతుల పొలాల్లో ఈ మట్టి నమూనాలను సేకరించాలని వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు ఈ భూసార పరీక్షలను చేయిస్తున్నామన్నారు భూసార పరీక్షల ఫలితాలను బట్టి ఎరువులను వాడటం వలన రైతుకు ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. నేల సాంద్రత మొక్క మొలక శాతం తదితర అంశాలపై వివరించారు.

జగనన్న ఆణిముత్యాలకు సన్మానం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పదవ తరగతి 2023 పరీక్ష ఫలితాలలో పాఠశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఘనంగా సన్మానించారు. మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ 42000 రూపాయలు మంజూరైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద అలవలపాడు 6000 రూపాయలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుపల్లి 6000 రూపాయలు, కేజీబీవీ పీసీపల్లి 6000 రూపాయలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుంటుపల్లి 6000 రూపాయలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ఇర్లపాడు 6000 రూపాయలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మురుగమ్మి 6000 రూపాయలతో కలుపుకొని జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఎంపిక చేయాలని తెలియజేశారు. ఎంఈఓ లు దాసరి ప్రసాద్ ఆర్ శ్రీనివాసులు జెడ్పిటిసి లక్ష్మీకాంతం ఎంపీపీ జఫన్యా వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, కన్వీనర్ బొర్రా రెడ్డి విద్యా కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు సాగుచేయండి - అధిక ఆదాయం పొందండి

విశాలాంధ్ర - తాళ్లూరు: చిరుధాన్యాలు సాగు చేయడం వల్ల రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో సర్పంచ్ సుమలత శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన బుధవారం రైతులకు కొర్ర విత్తనాల మినీ కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహి ంచారు. గ్రామ సర్పంచ్ సుమలత శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చిరు ధాన్యాలైన కొర్రలు, ఆంధ్రు కొర్రలు, సజ్జలు, రాగులు, కందులు, అరికలు తదితర పంటలను పండించడం వల్ల తక్కువ పెట్టుబడి ఖర్చుతో రైతులకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని ఆమె తెలిపారు. దర్శి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచా

లకులు కే బాలాజీ నాయక్ మాట్లాడుతూ తాళ్లూరు మండలంలో 2000 ఎకరాలకు పైగా చిరుధాన్యాల సాగు చేయాలనే లక్ష్యంగా ఉంచారని దానిని సాగు చేయాలని ఆయన తెలిపారు. మంచి ఆహార పదార్థాలను పొంది ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ -1 రకం ,31 56 రకం కొర్ర మినీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు, ప్రకృతి వ్యవసాయ సాగు మండల కోఆర్డినేటర్ పి నరసింహులు, గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి,యమ్. పి. టీ. సి. జి సరస్వతి పాల్గొన్నారు.

కారు ఆటో ఢీకొని ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఎదురుగా వస్తున్న ఆటో తో పాటు రోడ్డు పక్కన ఆగి ఉన్న ద్విచక్ర వాహనదారుడుని కారు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయాలు పాలైన సంఘటన చదలవాడలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బుధవారం ఉదయం చీరాల నుండి ఒంగోలు వెళ్తున్న కారు చదలవాడ వద్దకు రాగా చీరాల వైపు వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో పాటు రోడ్డు పక్కన నిలిపి ఉన్న ద్విచక్ర వాహనదారున్ని సైతం ఢీకొనడంతో టీ అగ్రహారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుక్కపల్లి రామకృష్ణ ఇనమనమెల్లూరు గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు బొజ్జ శేషారావు

గాయాల పాలయ్యారు. స్థానికులు 108కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్ కు తరలించారు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమ బద్దీకరించారు. రిమ్స్ పోలీస్ ఔట్ పోస్ట్ నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉయ్యాల హరిబాబు తెలిపారు.